క్లుప్తంగా

వైభవంగా ఎల్లమ్మ బోనాలు



బచ్చన్నపేట: మండలంలోని బండనాగారంలో శాలివాహన సంఘం ఆధ్వర్యంలో, కట్కూర్‌లో గౌడ కులస్తుల ఆధ్వర్యాన రేణుకా ఎల్లమ్మకు మంగళవారం ఘనంగా బోనాలను చేశారు. మహిళలు బోనాలతో ఆలయం వద్దకు వెళ్లి అమ్మవారికి ఒడి బియ్యం పోశారు. సర్పంచ్ మూసిని సునీత, ఉత్సవ కమిటీ చైర్మన్ ఇజ్జగిరి రాములు, నాయకులు ఎల్లయ్య, రాజు, వీరాగౌడ్, శ్రీనివాస్, దశరథ, సత్తయ్య, నరేష్, నర్సింహులు పాల్గొన్నారు.

ఉత్సవాలు ప్రారంభం



రఘునాథపల్లి: మండల కేంద్రంలో ఈ నెల 11 వరకు నిర్వహించనున్న గ్రామ దేవతల ఉత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. సర్పంచ్ పోకల శివకుమార్ ఆధ్వర్యంలో శ్రీ విజయదుర్గాదేవి, ఎల్లమ్మ, పోచమ్మ, ముత్యాలమ్మ, మైసమ్మ దేవతా మూర్తుల విగ్రహాలను ప్రత్యేక వాహనంలో ఉంచి డప్పుచప్పుళ్లతో వీధుల్లో ఊరేగించారు. మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో బిందెలతో నీళ్లు పోసి కొబ్బరి కాయలు కొట్టి మొక్కుకున్నారు. తొమ్మిది రోజుల పాటు ఉత్సవాలు నిర్వహించనున్నట్లు సభ్యులు తెలిపారు.

రూ.50 వేల విరాళం



దేవరుప్పుల: మండలంలోని చిన్నమాడురులో నూతనంగా చేపడుతున్న రేణుక ఎల్లమ్మ గుడి నిర్మాణానికి రూ.50 వేల విరాళాన్ని పెద్దమడూరుకు చెందిన బబ్బూరి శ్రీకాంత్‌గౌడ్ అందజేశారు. ఇదే గుడికి మార్కెట్ డైరెక్టర్ మైదం జోగేశ్వర్ గేట్‌ను బహూకరించారు. బబ్బూరి నాగరాజు, పెద్దారెడ్డి, కారుపోతుల శ్రీనివాస్, నల్ల ఉమేష్, జోగు భిక్షపతి, నర్సింహ్మా స్వామి, బత్తిని వెంకటేశ్వర్లు, సోమయ్య ఉన్నారు.

'ఎమ్మెల్యేల చిట్టాను బహిరంగపర్చాలి'



స్టేషన్‌ఘన్‌పూర్: దళితబంధు పథకంలో అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేల చిట్టాను సీఎం కేసీఆర్ తక్షణమే బహిరంగ పర్చాలని మహాజన సోషలిస్టు పార్టీ రాష్ట్ర నాయకుడు కొయ్యడ మల్లేష్, ఎంఎస్ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ డిమాండ్ చేశారు. దళిత బంధులో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అవినీతి చిట్టాను సీఎం కేసీఆర్ బహిర్గతం చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ పిలుపుమేరకు డివిజన్‌కేంద్రంలో మంగళవారం ఎంఎస్‌పీ, ఎంఎస్ఎఫ్, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన నిరాహార దీక్షలను మంగళవారం చేపట్టారు. ఈసందర్భంగా ముఖ్య అతిధులుగా హాజరైన వారు దీక్షలను ప్రారంభించి మాట్లాడారు. నాయకులు కొడిదేటి కుమార్, జేరిపోతుల సుధాకర్, సందెన రవీందర్, చాడ ఏలియా, గాదె శ్రీధర్, నలిమెల నాగరాజు, అబ్బయ్య, అంజయ్య, ఎంఎస్ఎఫ్, ఎంఎస్‌పీ, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

నిత్యావసరాల అందజేత

పాలకుర్తి టౌన్: మండలంలోని శాతాపురంలో అనారోగ్యంతో బెరెల్లి అనూష మృతిచెందింది. కాగా, అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి మంగళవారం మండల కేంద్రానికి చెందిన సలేంద్ర సోమన్న, రమ దంపతుల సహకారంతో బియ్యం, నిత్యావసర సరుకుల అందజేశారు. ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి జీడి హరీష్, సభ్యులు యాకస్వామి, రవి వర్మ పాల్గొన్నారు.

బైక్‌ను ఢీ కొట్టిన కారు

రఘునాథపల్లి: మండలంలోని రఘునాథపల్లి–కంచనపల్లి ప్రధాన రహదారిపై కారు బైక్‌ను ఢీ కొట్టిన ప్రమాదంలో ఇద్దరు అన్నదమ్ములకు తీవ్రగాయాలైన సంఘటన మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. మండలంలోని వెల్దికి చెందిన అన్నదమ్ములు కొయ్యడ నవీన్, పవన్ ద్విచక్రవాహనంపై దేవరుప్పుల మండలం చిన్నమడూరుకు బయలుదేరారు. రఘునాథపల్లి నుంచి కంచనపల్లి వైపు వెళ్తుడగా కంఠమహేశ్వరస్వామి ఆలయం సమీపంలో ఎదురుగా వస్తున్న కారు ద్విచక్రవాహనాన్ని ఢీ కొట్టింది. ఘటనలో అన్నదమ్ములు ఎగిరి రోడ్డుపై పడటంతో తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారిని జనగామ ఏరియా ఆస్పత్రికి తరలించారు. పవన్‌కు తీవ్ర గాయాలు కావడంతో ప్రథమ చికిత్స అనంతరం హైదరాబాద్ నిమ్స్‌కు తరలించారు.

కొనసాగుతున్న జేపీఎస్, ఓపీఎస్‌ల సమ్మె



కొడకండ్ల: సమ్మెలో పాల్గొన్న కార్యదర్శులు



స్టేషన్‌ఘన్‌పూర్: మోకాళ్లపై నిల్చుని నిరసన..



బచ్చన్నపేట: మద్దతు తెలుపుతున్న సర్పంచ్‌లు

సాక్షి నెట్‌వర్క్: రెగ్యులరైజ్ చేయాలనే ప్రధాన డిమాండ్‌తో జూనియర్, ఔట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం ఐదో రోజు కొనసాగింది. మండల పరిషత్ కార్యాలయాల ఎదుట సమ్మెలో జేపీఎస్, ఓపీఎస్‌లు పాల్గొన్నారు. కాగా, నర్మెటలో చేపట్టిన దీక్షకు స్వచ్ఛంద సంస్థ నెస్కో సభ్యులు మద్దతు ప్రకటించి సంఘీభావం తెలిపారు. దేవరుప్పులలో చేపట్టిన దీక్షలో పనులు, హక్కుల డిమాండ్లతో అరచేతిలో మెహందీ అక్షరాలతో నిరసన తెలిపారు. రఘునాథపల్లిలో చేపట్టిన దీక్షలో ఎంపీపీ, సర్పంచ్‌లు మద్దతు తెలిపి ప్రొబెషనరీ కాలం పూర్తయిన జూనియర్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. పలు మండలాల్లో మోకాళ్లపై నిల్చొని వినూత్న రీతిలో నిరసన చేపట్టారు.



రఘునాథపల్లి: సమ్మెకు మద్దతు తెలుపుతున్న సర్పంచ్‌లు



దేవరుప్పుల: డిమాండ్ల మెహందీతో నిరసన తెలుపుతున్న కార్యదర్శులు



చిల్పూరు: నిరసన తెలుపుతున్న కార్యదర్శులు



నర్మెట: మద్దతు తెలుపుతున్న నెస్కో సభ్యులు

ఆధ్యాత్మిక చింతనకు ఆలయాల పునరుద్ధరణ



ఎల్లమ్మ ఉత్సవాల్లో మంత్రి ఎర్రబెల్లి

పంచాయతీరాజ్ శాఖ మంత్రి దయాకర్‌రావు

దేవరుప్పుల: తెలంగాణ ప్రజలు సుభిక్షం కోసం ఆధ్యాత్మిక చింతన పెంపొందించేందుకు పురాతన ఆలయాలను పునరుద్ధరిస్తున్నామని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్ర బెల్లి దయాకర్‌రావు అన్నారు. మంగళవారం మండలంలోని చిన్నమడూరు కొత్త దళితవాడలో శ్రీ రేణుక ఎల్లమ్మ ఉత్సవాల్లో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఇదే గ్రామంలో బీఆర్ఎస్ నాయకుడు రాంపెల్లి శ్రీనివాస్ తల్లి సత్తెమ్మ మృతి చెందగా ఆ కుటుంబాన్ని పరామర్శించారు. మండల కేంద్రంలో గ్రామీణ వైద్యుల సామూహిక భవనం కోసం సంఘం మండల అధ్యక్షుడు మేకపోతుల వెంకటేశ్వర్లు వినతి పత్రం ఇవ్వగా సత్వరమే రూ. 5 లక్షలు మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారు. అనంతర ం కడవెండి దొడ్డి కొమురయ్య స్మారక భవనంలో రెండో విడత ఉచిత కుట్టుశిక్షణ కేంద్రాన్ని పరిశీలించారు. సర్పంచ్‌లు వంగ పద్మ, బెల్లీనాలీనారెడ్డి, ఉపసర్పంచ్ నగేష్, బీఆర్ఎస్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'అన్నదాతలపై బీఆర్ఎస్ ప్రభుత్వ కపట ప్రేమ'

దేవరుప్పుల: అన్నదాతలపై బీఆర్ఎస్ ప్రభుత్వ కపట ప్రేమ తగదని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి విమర్శించారు. మండల పరిధిలోని సీతారాంపురంలో నీట మునిగిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయనతో పాటు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్‌మోహన్‌రెడ్డి కలిసి పరిశీలించి బాధిత రైతులు ఓదార్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయలేని స్థితిలో కేంద్రంపై అసత్య ఆరోపణలు చేస్తూ బీఆర్ఎస్ ప్రభుత్వం డ్రామా రాజకీయాలకు పాల్పడుతుందన్నారు. నాయకులు లేగ రామ్మోహన్ రెడ్డి, మల్లాడి తిరుపతిరెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా ఇంచార్జి రంగారెడ్డి, శ్రీమాన్, కోటేశ్వర్, మహేందర్, రాజశేఖర్ గౌడ్, సజన్ కుమార్, నవీన్ రెడ్డి పాల్గొన్నారు.

ధాన్యాన్ని తక్షణమే మిల్లులకు తరలించాలి

స్టేషన్‌ఘన్‌పూర్: రాష్ట్ర వ్యాప్తంగా వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని త్వరితగతిన మిల్లులకు తరలించేలా రాష్ట్ర ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని మాజీ మంత్రి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ గుండె విజయరామారావు డిమాండ్ చేశారు. మండలంలోని విశ్వనాథపురంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా సెంటర్‌లో అకాల వర్షాలతో తడిసిన ధాన్యం, మొలకెత్తిన ధాన్యాన్ని పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడుతూ వారి సమస్యల్ని అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా సెంటర్ వద్ద నుంచి తహసీల్దార్ పూల్‌సింగ్ చౌహాన్‌కు ఫోన్ చేసి ధాన్యం తరలింపులో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడారు. బీఆర్ఎస్ నేతలు కేసీఆర్ పెద్ద రైతు అని గొప్పలు చెప్పుతారని, రైతులు అకాలవర్షాలతో అరిగోస పడుతుంటే ఎవ్వరూ పట్టించుకోవడం లేదన్నారు. పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ అంజిరెడ్డి, విద్యాసాగర్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, ఎల్లగౌడ్, వీరన్న పాల్గొన్నారు.



దేవరుప్పుల: కొనుగోలు కేంద్రంలో తడిసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న శ్రీధర్‌రెడ్డి

ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

పాలకుర్తి: అకాల వర్షంతో తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని దర్దేపల్లిలో ఐకేపీ కొనుగోలు కేంద్రంలో తడిసిన ధాన్యాన్ని సీపీఎం ఆధ్వర్యంలో ఆయన పరిశీలించారు. నాయకులు సోమ సత్యం, ముస్కు ఇంద్రరెడ్డి, సోమయ్య, కొమురయ్య, ఎల్లయ్య, బిచ్చనాయక్, పద్మ, పుశమ్మ పాల్గొన్నారు.

వైద్యశిబిరాల ఏర్పాటు అభినందనీయం



మాట్లాడుతున్న ఎంపీపీ జయశ్రీ

లింగాలఘణపురం: గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి ఆరోగ్యంపై సలహాలు, సూచనలతో పాటు వైద్యసేవలు అందించడం అభినందనీయమని ఎంపీపీ చిట్ల జయశ్రీ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయం వద్ద ప్రీతి కిడ్నీ సెంటర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. కిడ్నీ వ్యాధులపై పరీక్షలు నిర్వహించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. గ్రామస్తులకు డాక్టర్ ప్రీతీ, డాక్టర్ విశాంత్‌లతో సిబ్బంది వైద్య సేవలు అందించారు. సర్పంచ్ విజయ్‌మనోహర్, ఎంపీటీసీ బిక్షపతి, ఉపసర్పంచ్ కవితవెంకటేశ్, మండల వైద్యాధికారి కరుణాకర్‌రాజు, కార్యదర్శి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎంసీహెచ్‌లో బాలింత కష్టాలు

డాక్టర్లు పట్టించుకోవడం లేదని కుటుంబసభ్యుల ఆరోపణ

జనగామ: జనగామ చంపక్‌హిల్స్ ఎంసీహెచ్ ఆస్పత్రిలో ఓ బాలింత ఆరోగ్య పరిస్థితి విషమంగా మారిన సంఘటన మంగళవారం రాత్రి జరిగింది. పట్టణంలోని రెడ్డిస్ట్రీట్‌లో నివాసముంటున్న చేర్యాల మౌనిక ప్రసూతి కోసం ఐదు రోజుల క్రితం ఎంసీహెచ్‌కు వెళ్లారు. మౌనిక తల్లి బాలమైన నాగమణి మాట్లాడుతూ డెలివరీ తర్వాత కూతురు ఆరోగ్యంగా ఉందన్నారు. కూతురుకు ఇంజక్షన్ కోసం జనరల్ వార్డు నుంచి మరో వార్డుకు వెళ్లింది. కాళ్లు, ఇంజక్షన్ ఇచ్చిన చేయి మొద్దు బారి, కళ్లు మూతపడిపోతూ, విపరీతమైన చెమటలు వస్తున్నాయన్నారు. అందుబాటులో ఉన్న వైద్యులు, సిబ్బందిని అడిగితే ఇందులో ట్రీట్‌మెంట్ లేదు వరంగల్‌కు రెఫర్ చేస్తాం సంతకం చేసి వెళ్లిపోండి అంటూ చెప్పడంతో పెద్దవారు వచ్చిన తర్వాత ఆలోచన చేస్తామన్నారు. అంతా మీఇష్టమేనా.. అంటూ ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడారన్నారు. సంతకం పెట్టనంటే పెట్టనని కచ్చితంగా చెప్పామన్నారు. డాక్టర్ శంకర్ మాట్లాడుతూ మౌనికను ఎక్కడకు రెఫర్ చేయలేదని, ప్రస్తుతం ఆరోగ్య పరిస్థితి బాగానే ఉందన్నారు. ఇందులో ఎవరి నిర్లక్ష్యం లేదని, భయంతోనే ఇలా అయిందన్నారు.

జీమా చేసి ధీమాగా ఉండండి

బచ్చన్నపేట: ప్రతి ఒక్కరూ తమ కుటుంబ రక్షణార్థం బీమా చేసి ధీమాగా ఉండాలని మండలంలోని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ శివశంకర్ అన్నారు. మంగళవారం మండలంలోని బండనాగారంలో బ్యాంక్ బీమాపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 55 సంవత్సరాలు దాటిన వారికి సురక్ష పథకంలో సంవత్సరానికి రూ.20ల ప్రీమియాన్ని చెల్లిస్తే సంవత్సరానికి రూ. 2లక్షల ప్రమాద బీమా వర్తిస్తుందన్నారు. అలాగే జీవన్ జ్యోతి పథకంలో సంవత్సరానికి రూ. 425 ప్రీమియం చెల్లిస్తే 55 సంవత్సరాల లోపు వారికి రూ.2 లక్షల ప్రమాద బీమా వర్తిస్తుందన్నారు. ఖాతాదారులు అందరూ బీమాను చేయించుకోవాలన్నారు. బ్యాంకులో రుణాలు అవసరం ఉన్న వారు నేరుగా బ్యాంకుకు రావాలని, మధ్య దళారులను ఆశ్రయించొద్దన్నారు. గ్రామ సర్పంచ్ శివరాత్రి కవిత, ఉప సర్పంచ్ బత్తిని రాజలింగం, శివరాత్రి రాజనర్సు, శ్రీనివాస్, జనార్దన్‌రెడ్డి, కనుకయ్య, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న శివశంకర్

జాగ్రత్తలు తీసుకోవాలి

స్టేషన్‌ఘన్‌పూర్: విద్యుత్ ప్రమాదాలు జరుగకుండా విద్యుత్ సిబ్బంది, ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ట్రాన్స్‌కో ఘన్‌పూర్ డీఈ ఎం.హుస్సేన్‌నాయక్ అన్నారు. డివిజన్ కేంద్రంలోని డీఈ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం విద్యుత్ భద్రతా వారోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య ఆయన మాట్లాడుతూ ఈనెల 1 నుంచి 7వ తేదీ వరకు విద్యుత్‌శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు డివిజన్ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో విద్యుత్ భద్రతా వారోత్సవాలను నిర్వహించి విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ వినియోగంపై అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ఘన్‌పూర్, పాలకుర్తి ఏడీఈలు సత్యనారాయణ, శ్రీధర్, ఏఈలు చంద్రమోహన్, రమేష్, సబ్ ఇంజనీర్లు ఉన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

రఘునాథపల్లి: విద్యుత్ పట్ల సిబ్బంది, వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ డివిజనల్ ఇంజనీర్ (డీఈ) ఎం.లక్ష్మీనారాయణరెడ్డి అన్నారు. విద్యుత్ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం రఘునాథపల్లి సెక్షన్ ఆఫీస్‌లో విద్యుత్ భద్రతపై వినియోగదారులు, సిబ్బందికి నిర్వహించిన అవగాహన సదస్సులో డీఈ మాట్లాడారు. ట్రాన్స్‌ఫార్మర్‌ల వద్ద రైతులు మరమ్మతులు చేసి ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దన్నారు. విద్యుత్ సమస్య తలెత్తితే వెంటనే తమ సిబ్బందికి సమాచారం అందించి పరిష్కరించుకోవాలన్నారు. ఈ సందర్భంగా వినియోగదారులతో కలిసి విద్యుత్ ప్రమాదాల నివారణ పోస్టర్లు ఆవిష్కరించారు. విద్యుత్ ఏడీ మనోహర్‌రెడ్డి, ఏఈలు రాహుల్, రవీందర్ పాల్గొన్నారు.



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ట్రాన్స్‌కో డీఈ తదితరులు

కార్మికుల పక్షపాతి సీఎం కేసీఆర్

స్టేషన్‌ఘన్‌పూర్: తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ కార్మికుల పక్షపాతిగా పనిచేస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. మేడే సందర్భంగా గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల(మల్టీపర్పస్ వర్కర్లు)వేతనం నెలకు రూ.1,000 అదనంగా పెంచిన సందర్భంగా ఘన్‌పూర్ గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో సీఎం కేసీఆర్ ఫ్లెక్సీకి పాలాభిషేకం కార్యక్రమాన్ని మంగళవారం చేపట్టారు. ఘన్‌పూర్ సర్పంచ్ తాటికొండ సురేష్‌కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై సీఎం కేసీఆర్ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. అనంతరం ఎమ్మెల్యే రాజయ్య పారిశుద్ధ్య కార్మికులకు బట్టలను పంపిణీ చేశారు.

పారిశుద్ధ్య కార్మికుడిగా మారిన ఎమ్మెల్యే

ఘన్‌పూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే రాజయ్య కాసేపు పారిశుద్ధ్య కార్మికుడిగా మారారు. పారిశుద్ధ్య కార్మికులు ధరించే చొక్కా ధరించి గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట ఉన్న డ్రెయినేజీని స్వయంగా శుభ్రం చేశారు. సర్పంచ్ తాటికొండ సురేష్, ఈఓ సత్యనారాయణ, ఎంపీటీసీలు మునిగెల రాజు, సింగపురం దయాకర్, ఉపసర్పంచ్ నీల ఐలయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

ఎల్లమ్మ ఆశీస్సులతో గ్రామం సుభిక్షం

చిల్పూరు: ఎల్లమ్మ ఆశీస్సులతో గ్రామంలోని ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆతల్లిని కోరినట్లు ఎమ్మెల్యే రాజయ్య అన్నారు. మండలంలోని శ్రీపతిపల్లిలో గౌడ కులస్తుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీరేణుకా ఎల్లమ్మ బోనాలు, ఉత్సవాల్లో భాగంగా మంగళవారం కల్యాణానికి హాజరయ్యారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. సర్పంచ్ ప్రత్యూషారెడ్డి, ఎంపీటీసీ అయిలమ్మ, గౌడ సంఘం అధ్యక్షుడు తండ వెంకటేశ్వర్లు, కొయ్యడ రాందాసు, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



స్టేషన్‌ఘన్‌పూర్: డ్రెయినేజీని శుభ్రం చేస్తున్న ఎమ్మెల్యే రాజయ్య



బచ్చన్నపేట: పాలాభిషేకం చేస్తున్న కార్మికులతో సర్పంచ్

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

బచ్చన్నపేట: మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో గోపాల్‌నగర్, బచ్చన్నపేట జీపీల పారిశుద్ధ్య కార్మికులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి మంగళవారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల సర్పంచ్‌లు వడ్డెపల్లి మల్లారెడ్డి, పర్వతం మధుప్రసాద్ పాల్గొని మాట్లాడారు. కార్మికులను సీఎం కేసీఆర్ గుర్తించి వారికి రూ.1,000 జీతాన్ని పెంచారని అన్నారు. ఈ ప్రభుత్వం ప్రతి కార్మికున్ని గుర్తిస్తుందన్నారు.

ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే రైతులకు కష్టాలు

పాలకుర్తి టౌన్: రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంతో ఆలస్యంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడంతో ధాన్యం అకాల వర్షానికి తడిసి రైతులకు నష్టం జరిగిందని టీపీసీసీ సభ్యుడు డాక్టర్ లాకవత్ లక్ష్మీనారాయణనాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి అన్నారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని విస్నూరు, దర్దేపల్లి ఐకేపీ కేంద్రం వద్ద రైతులతో కలిసి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు సరైన సౌకర్యాలు కల్పించలేదని, అకాల వర్షానికి ధాన్యం తడిసి రైతులు నష్టపోయారని విమర్శించారు. రెండు రోజుల్లో మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్‌పార్టీ నాయకులు చక్రల రఘు, అనుముల మల్లారెడ్డి, కారుపోతుల శ్రీనివాస్, అదినారాయణ, పెద్ది కృష్ణమూర్తి, ఐలేష్, భాస్కర్, హరిష్, నీరటి చంద్రయ్య, సంపత్, మాడరాజు యాకయ్య,భార్గవ్, గొనే మహేందర్‌రెడ్డి, సురేష్ ప్రభాకర్ పాల్గొన్నారు.



రాస్తారోకో చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

రాజ్యాంగాన్ని అందజేయాలి

జనగామ రూరల్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రాసిన భారత రాజ్యాంగాన్ని ప్రతి పౌరుడికి అందించాలని డీఎస్పీ జిల్లా అధ్యక్షుడు చిరంజీవి అన్నారు. మంగళవారం ధర్మసమాజ్ పార్టీ వ్యవస్థాపకుడు విశారదన్ మహరాజ్ ఆదేశాల మేరకు కలెక్టర్ శివలింగయ్యకు వినతి పత్రాన్ని అందించారు. ప్రవీణ్, ప్రభాకర్, ఉమా, కిట్టయ్య, పవన్ కళ్యాణ్,నరేష్, అనిల్, రవి, పర్శరాములు పాల్గొన్నారు.



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

పల్లెప్రజలకు 'కంటివెలుగు'

దేవరుప్పుల : తెలంగాణ ప్రభుత్వం పల్లెప్రజలకు ఉచితంగా కంటి వెలుగులు ప్రసాదిస్తుందని ఎంపీపీ బస్వ సావిత్రి అన్నారు. మంగళవారం సీతారాంపురం పాఠశాలలో కంటివెలుగు శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. సర్పంచ్ రెడ్డిరాజుల రమేష్, ఉపసర్పంచ్ పాషా, శిబిర వైద్యులు యేల అనిల్‌కుమార్, అప్తామాలిస్టు బొబ్బిలి, హెల్త్ సూపర్‌వైజర్ బాగ్య, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

అంధత్వ నివారణకే 'కంటివెలుగు'

చిల్పూరు: అంధత్వ నివారణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలని సర్పంచ్ లక్ష్మీఠాగూర్ అన్నారు. మండలంలోని తీగలతండాలో మంగళవారం ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్‌తో పాటు ఎంపీటీసీ మారేపల్లి లలితదేవి ప్రారంభించారు. ఉప సర్పంచ్ నరసింహ, డాక్టర్లు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

నేటి నుంచి శామీర్‌పేటలో దుర్గామాత ఉత్సవాలు

జనగామ రూరల్: శామీర్‌పేటలో దుర్గామాత ఉత్సవాలు బుధవారం నుంచి ప్రారంభించనున్నట్లు ఎంపీపీ మేకల కళింగరాజు తెలిపారు. బుధవారం గ్రామదేవత గంగదేవి, పద్దమ్మ, ఎల్లమ్మలకు బోనాలు, గురువారం పోచమ్మ, దుర్గమ్మకు బోనాలు చేస్తారని చెప్పారు. చివరి రోజు శుక్రవారం వనభోజనాల కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు.

ఆలయానికి వెండి గంట అందజేత

చిల్పూరు: మండల కేంద్రంలోని చిల్పూరుగుట్ట శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి ఆలయానికి మంగళవారం ఉదయం హనుమకొండకు చెందిన వెంపటి శ్రీనివాస్–శ్రీలత, నయీంనగర్‌కు చెందిన నాగలీల–వైష్ణవ్ దంపతులు 224 గ్రాముల వెండి గంటను ఈఓ లక్ష్మీప్రసన్నకు అందజేశారు. అర్చకులు రవీందర్‌శర్మ, రంగాచార్యులు, కృష్ణమాచార్యుల వేద మంత్రాలనడుమ పూజలో దాతలు పాల్గొన్నారు.

కరాటే శిక్షణను వినియోగించుకోవాలి

జఫర్‌గఢ్: మా ఇల్లు ప్రజాధరణ అనాథ ఆశ్రమంలో నిర్వహిస్తున్న వేసవి కరాటే శిక్షణ శిబిరాన్ని యువకులు, పిల్లలు వినియోగించుకోవాలని స్థానిక ఎస్సై బి మాధవ్‌గౌడ్ సూచించారు. డివైఎస్ఓ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిబిరాన్ని ఎస్సై మాధవ్‌గౌడ్ మంగళవారం ప్రారంభించి మాట్లాడారు. కరాటే ఆత్మరక్షణ కోసం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. మా ఇల్లు నిర్వాహకురాలు గాదె పుష్పరాణి, మాస్టర్ రుద్రమదేవి సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నెపు రాజేందర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పొట్టకూటికి పురాతన కులవృత్తులు

దేవరుప్పుల: పొట్ట కూటీ కోసం కోటి తిప్పలు అన్న చందం నేటికీ పురాతన కుల కళావృత్తిదారుల జీవనోపాధికి దోహద పడుతున్నాయి. మంగళవారం మండల కేంద్రంలోని చౌరస్తాలో బేతాళ (శిరువాటి యాదగిరి), సూర్పనక (పత్రి సింహాద్రి) భయంకరమైన వేషధారణలతో హాలచల్ చేస్తూ ప్రజల్ని కునువిందు చేశారు. ఐదేళ్లకోసారి ఒక గ్రామంలో నాటి.. మేటి వేషధారణలతో ఇంటింటా పగటివేషగాళ్లు భిక్షాటన చేయడం ఆనవాయితీగా వస్తోంది.

కరపత్రాల ఆవిష్కరణ

స్టేషన్‌ఘన్‌పూర్: ఇప్పగూడెంలో నేటి నుంచి ఈనెల 9వ తేదీవరకు నిర్వహించనున్న గౌడ కులస్తుల ఆరాధ్యదైవమైన శ్రీ కంఠమహేశ్వరస్వామి–సురమాంబదేవి, రేణుకా ఎల్లమ్మ, జమదగ్ని మహర్షి విగ్రహ ప్రతిష్ఠాపన, కల్యాణ మహోత్సవానికి సంబంధించిన ఆహ్వాన పత్రికలను, కరపత్రాలను మంగళవారం ఉత్సవ కమిటీ, ఆలయ నిర్మాణ కమిటీ, గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఎల్లగౌడ్, ఎంపీటీసీ విజయలక్ష్మీ, యాకయ్య మాట్లాడారు.